

12

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 25 మే 2025 | ■ 12 పేజీలు



8లో

# అటవీ సంరక్షణ, గిరిజనుల అభివృద్ధి రెండూ ముఖ్యమే



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ చిన్న చిన్న అంశాలకు గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు.. ■ ఫారెస్ట్ అధికారులకు మంత్రుల ఆదేశం
■ ఉమ్మడి జిల్లాలో తీరనున్న అటవీ ఇబ్బందులు ■ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
■ జిల్లాలో సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యేలు ■ అటవీ అధికారులకు అభివృద్ధికి సహకరించాలి

అటవీ సంరక్షణ, గిరిజనుల అభివృద్ధి.. రెండూ అవసరమేనని అటవీ శాఖ మంత్రి కొం డా సురేఖ స్పష్టం చేశారు. అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్టు డిపార్ట్‌మెంట్, డీఎఫ్‌వోలు సహకరించాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత పనులు, అటవీ శాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో శనివారం సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను మం త్రులకు వివరించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ చిన్న చిన్న అం శాలతో గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు సూచించారు. గిరిజనుల బతుకులు మారాలంటే ఆయా ప్రాంతాల అభివృద్ధి జరగాలన్నారు.


11

### సీనియర్ జర్నలిస్ట్

## మునీర్ అస్తమయం

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకలజనుల సమ్మె సింగరేణి కన్వీనర్ సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ శనివారం రాత్రి కన్ను మూశారు. కొంత కాలంగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఒమేగా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆయన చివరకు తుదిశ్వాస విడిచారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రత్యేక వైద్యుల బృందం ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌తో మునీర్ కన్ను మూసినట్లు వైద్యులు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన మునీర్ నాలుగు దశబ్దాలుగా జర్నలిజం వృత్తిలో కొన సాగుతున్నారు. మొదట్లో సింగరేణిలో ఉద్యోగిగా చేరిన ఆయనను జర్నలిస్ట్‌గా పని చేసేందుకు అప్పటి సింగరేణి యాజమాన్యం అభ్యంతరం చెప్పడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి కాలం జర్నలిస్ట్‌గా కొనసాగడానికి నిర్ణయించుకొన్నారు. సుదీర్ఘ కాలం ఆంధ్రజ్యోతి, కొంత కాలం నమస్తే తెలంగాణలో పని చేశారు. సింగరేణిలో జరిగిన అనేక ఉద్యమాలకు మునీర్ వెన్నుదన్నుగా నిలిచారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన తరుణంలో 70వేల మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మెకు కార్మికులను సమాయత్తం చేసి ముందుండి సమ్మెను నడిపించారు.


12

## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

■ ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ■ విత్తనాల విలువ రూ.60లక్షలు ఉంటుందని అందచనా
■ వివరాలు వెల్లడించిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీసీ శ్రీనివాస రావు

అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివీ శ్రీని వాసరావు తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కరీంనగర్ నుంచి కాగజ్‌నగర్‌కు నకిలీ విత్తనాలు తరలిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీ సులకు వచ్చిన సమాచారం మేరకు శనివారం ఉదయం పెద్దవాగు సమీపంలో తనిఖీలు చేపట్టారు. అటుగా అనుమానస్పదంగా వెళ్తున్న వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల నకిలీ బీటీ విత్తనాలు పట్టుబడ్డాయి. దీని విలువ సుమారు రూ.60లక్షల వరకు ఉంటుందన్నారు.

### తెగిపోయిన వంతెన..

12లో

## కొట్టుకుపోయిన ఆటో

■ తప్పిన పెను ప్రమాదం ■ ప్రయాణికులు సురక్షితం..
■ భారీ వర్షానికి కొట్టుకుపోయిన గుండి వాగు వంతెన


2

## ఏసీబీ అధికారుల దాడులు

■ కడెం తహసీల్దార్ కార్యాలయంలో రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుపడిన సర్వేయర్ ఉమాజీ

రైతు వద్ద ఎకరానికి 5 వేలు చొప్పున మొత్తం ఇరవై ఐదు వేలు డిమాండ్ చేసి, రూ. 12 వేలు తీసుకుని అనంతరం 7 వేలు లంచం తీసుకుంటూ శనివారం నిర్మల్ జిల్లా కడెం మండల సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం

■ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
■ పోలీసులు మీ కోసం ■ యువకులకు స్పోర్ట్స్‌కిట్ల పంపిణీ

ఆదివాసీ గిరిజనులు అభివృద్ధి సాధించాలంటే ఒక్క చదువుతోనే సాధ్యం అవుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్ర మంలోభాగంగా ఆదిలాబాద్ జిల్లాలో గాదిగూడ మండలంలోని మారుమూల గ్రామాలైన కుండిషేకుగూడ, పిప్రి (జీ), పూనగూడలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, పోలీసులతో కలసి పర్యటించారు. మారుమూల గ్రామాల గిరిజనులు ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలన్నారు.

వివరాలు 3లో







## అభివృద్ధిలో అటవీ అనుమతుల

# జారీకి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి పనులలో అవసరమైన అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ–శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి అహ్మద్ నదీం, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ అధికారులు, ఇతర అధికారులతో అభివృద్ధిలో భాగంగా అటవీ అనుమతుల జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పనులలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అటవీ అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలు, త్రాగునీటి సరఫరా, విద్యుత్, పాఠశాలలు, ఆసుపత్రులు ఇతర ప్రజా ప్రయోజనకర అభివృద్ధి పనుల కొరకు సమర్పించిన ప్రతిపాదనల సంబంధిత అనుమతుల జారీకి ముందస్తు ప్రాధాన్యత ఇవ్వాలని, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల పరిధిలో చేపట్టే రహదారి నిర్మాణ పనులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో అటవీ నిబంధనలకు లోబడి అన్ని రకాల అనుమతులు జారీ చేయాలని, అవసరమైతే అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాల ని, తద్వారా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.పనుల పురోగతిపై ఈ నెల 28వ తేదీ లోగా నివేదిక అందించాల ని తెలిపారు. రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంతో పోలిస్తే అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసీ గిరిజనులు అభివృద్ధిలో వెనుకబడిన ఉన్నారని, అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా రహదారుల విస్తరణ ద్వారా జాతీయ రహదారులకు అను సంధానం చేయడంతో మా రుమూల గిరిజన ప్రాంతాలకు బాహ్య ప్రపంచానికి సంబంధాలు బలపడతాయన్నారు. ఈ క్రమంలో రహదా రుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ ప్రాంతాలలో, పోడు భూములలో వెదురు మొక్కల పెంపకంపై గిరిజనులకు అవగాహన కల్పించి సాగు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందు కొరకు నర్సరీలలో వెదురు మొక్కలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, సరిపడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉద్యానవన పంటల సాగుకు కోతుల బెడద ఉన్నందున జాతీయ వెదురు పథకం క్రింద వెదురు మొక్కల పెంపకంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరాలుగా పట్టుపురుగుల పెంపకం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 1980 సం౹౹ం కంటే ముందు నుండి వినియోగంలో ఉన్న మట్టి రోడ్లను సి.సి. / బి.టి. రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వ జి.ఓ. ప్రకారం అవకాశం ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.



## పింఛన్లు పెంచాలని

# తహసీల్దార్‌కు వినతి

**మందమర్రి, మే 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లు పెంచాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి నాయకులు మండల తహాసిల్దార్ సతీష్ కుమార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వృద్ధాప్య,వితంతు, ఒంటరి మహిళలకు ఫించన్లు, రూ.4 వేలకు, దివ్యాంగుల ఫించన్లు రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ ఫించన్లు పెంపు హామీ కలగానే మిగిలిపోయిందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లు పెంచాలన్నారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహాశీల్దార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేశం, వీహెచ్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, బీఎస్పి చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ

**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నూతన ఆహార భద్రత కార్డు, కార్డులలో సభ్యులను చేర్చడం కొరకు అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అందిన దరఖాస్తులపై విచారణ జరిపి అర్హులైన వారిని ఎంపిక చేసి గత రెండు నెలలకు సంబంధించి (మే, జూన్-2025) 4 వేల 797 నూతన రేషన్కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రేషన్కార్డులలో పిల్లలను చేర్పించడం వంటి తదితర ముటేషన్ల కొరకు 35 వేల 178 దరఖాస్తులు విచారణ జరిపి ఆమోదించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ



నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజలు మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి అర్హులకు కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు.



## లంచం తీసుకుంటూ

# ఏసీబీకి పట్టుబడ్డ

### కడెం మండల సర్వేయర్..

**కడెం, మే 24 (ప్రభాత సమాచారం)**
రైతు వద్ద ఎకరానికి 5 వేలు చొప్పున మొత్తం ఇరవై ఐదు వేలు డిమాండ్ చేసి, రూ. 12 వేలు తీసుకుని అనంతరం ఏడు వేలు లంచం తీసుకుంటూ కడెం మండల సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన గుగ్లవత్ ప్రభాకర్ అనే రైతు తన తండ్రి మరణించాడు. తన తండ్రి మరణానంతరం 5 ఎకరాల భూమి పట్టా మార్పిడి లో భాగంగా కొలతల ప్రొసీడింగ్ కోసం కడెం మండల రెవెన్యూ సర్వేయర్ ఉమాజీని సంప్రదించాడు.ఎకరానికి ఐదు వేలు చొప్పున మొత్తం ఇరవై ఐదు వేలు డిమాండ్ చేయగా ఇరవై వేలకు బేరం కుదుర్చుకుని అందులో నుంచి పన్నెండు వేలు గత నెల 28న ఇచ్చాడు. మిగిత ఎనిమిది వేల కోసం నిత్యం వేధిస్తుండగా ఏడు వేలు ఈరోజు ఇస్తానని బాధితుడు ప్రభాకర్ ఏసీబీని ఆశ్రయించాడు. వెంటనే స్పందించిన ఏసీబీ అధికారులు ఆదిలాబాద్ జోన్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్వేయర్ ఉమాజీకి మండల రెవెన్యూ కార్యాలయంలో బాధితుడు డబ్బులుఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిందితుడు సర్వేయర్ ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడ లంచం అడిగిన తమ అవినీతి నిరోధక శాఖ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ ను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు.

# పీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, మే 24 (ప్రభాత సమాచారం)**
టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను బెల్లంపల్లిలో అట్టహాసంగా జరుపుకున్నారు. శనివారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బండి రాము కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తల, అభిమానులు ఘనంగా జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష పదవి పొందిన తర్వాత పార్టీలో యువకులకు, మహిళలకు ప్రాధాన్యతమిస్తూ చురుకుగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొనేలా తోడ్పాటు అందిందన్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతోని కాంగ్రెస్ పార్టీలో మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుకున్నారు.

# నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో బోధించాలి



**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ తరగతులు, నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో బోధన పద్ధతుల్లో అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. విజయ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శిక్షణలో నేర్చుకున్న విషయాలను పాఠశాలలో అమలు చేయాలని, విద్యార్థులను శారీరకంగా, మానసికంగానూ సంసిద్ధులను చేసి వారిలో క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని, విద్యా ప్రగతికి దోహదపడాలని సూచించారు. ఇటువంటి శిక్షణలు ఇంకా ఇవ్వబడతాయని, ఉపాధ్యాయులు వీటిని వినియోగించుకొని భవిష్యత్తులో విద్యార్థులకు చక్కటి అవకాశాలు కల్పించాలని కోరారు. ఐదు రోజులుగా శిక్షణ ఇస్తున్న డిఆర్పీలు ఎం శ్రీనివాస్ వి భూమన్న జమున అన్నపూర్ణలను శాలువాలతో సత్కరించారు. వ్యాయమ ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో కోర్సు బాధ్యులు యన్ ప్రవీణ్ కుమార్, డిఆర్పిలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం




## గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**గాదిగూడ, మే 24 (ప్రభాత సమాచారం)**
ఆదివాసి గిరిజనులు అభివృద్ధి సాధించాలంటే ఒక్క చదువుతోనే సాధ్యం అవుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్ర మంలోభాగంగా ఆదిలాబాద్ జిల్లాలో గాదిగూడ మండలంలోని మారుమూల గ్రామాలైన కుండి షేకు గూడ, పిప్రి (జీ), పూనగూడ గ్రామాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ స్ప్రింగ్ తో, స్థానిక పోలీసులతో కలసి పర్యటించారు. ఎస్పీ, ఏఎస్పీ ఆయా గ్రామాలకు రావడంతో ఆదివాసి ప్రజలు సాంప్రదాయ నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువతకు పలు సూచనలు ఇస్తూ గ్రామాల నుండి బయటకు వచ్చి విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తూ, ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలన్నారు. యువతకు త్వరలోనే గాదిగూడ మండల కేంద్రంలో ప్ర త్యేకంగా ఆర్మీలో చేరేందుకు అగ్ని వీర్‌లో ఉద్యోగం వచ్చే విధంగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించేందుకు తగుచర్యలు తీసుకుంటున్నామని, పెద్ద ఎత్తున యువత ట్రైనింగ్‌లో పాల్గొని దేశ రక్షణలో తమ వంతు సేవలను అందించాలని సుంచించారు. అదే విధంగా త్వరలోనే జిల్లాలో ప్రత్యేకంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు, నిర్వహించిన జాబ్ మే ళాలో ఉద్యోగం వచ్చిన ప్రతి ఒక్కరు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ సేవలు చేసేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండా లన్నారు. యువత క్రీడారంగంలోనూ అభివృద్ధి చెందాలని నాలుగు గ్రామాలలోని యువతకు 2 క్రికెట్ కిట్లు, 6 వాలీ బాల్ కిట్లు, ఫుట్ బాల్ లు అందజేసి క్రీడారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గూడల్లో వ్యాధులు రాకుండా వైద్యుల సలహా మేరకే మందులను వాడాలని, ఇంట్లో ఉన్న మందులతో చిన్నచిన్న సమస్యలకు వాడకుండా ఉండడం శ్రేయస్కరమని సూచించారు. అనవ సరంగా మందులను వాడిన వారికి కిడ్నీ సంబంధిత సమ స్యలు తలెత్తుతున్నాయని సూచించారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను కేటాయించడం జరిగిందని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అత్యవసరంగా స్పందించాలంటే డయల్ 100, విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంప్ర దించాలని తెలిపారు. మహిళల రక్షణకై, యువతులు, విద్యార్థినిలు అత్యవసర సమయాలలో ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించడానికి 8712659953 కి ఫోన్ ద్వారా సంప్ర దించవచ్చున్నారు. ముఖ్యంగా గ్రామాలలో గంజాయి సాగు యువతకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ చేయడం వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి సాగు, సేవించడం, అమ్మడం చేయడం లాంటివి చట్ట వ్యతిరేకమీ, నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు చేయడం వల్ల కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి రాకుండా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. అనారోగ్య విషయంలో, ఇతర విషయాల్లో ఆదివాసి గిరిజ నుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకునేందుకు గ్రామా లకు వచ్చే బాబాలను నమ్మవద్దని, ప్రభుత్వం, ప్రైవేటు వైద్యులను సంప్రదించి సరైన వైద్యాన్ని తీసుకొని వైద్యులు సూచించినటువంటి మందులను మాత్రమే వాడేలా ప్రజ లందరూ ఉండాలన్నారు. 87126 59973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారాన్ని అందిం చవచ్చుని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం ఎస్పీ, ఏఎస్పీ, పోలీసులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్ర మంలో నార్నూర్ సీఐ రహీం పాషా, గాదిగూడ ఎస్ఐ జీవ న్ రెడ్డి, ఆదివాసి నాయకులు మెస్రం శేఖర్, యోగేష్, కుండి షేక్ గూడ గ్రామ పటేళ్ళు లక్ష్మణ్ పటేల్, పైకు, పిప్రీ జీ గ్రామ పటేల్ సిడాం జంగు, పూనగుడ గ్రామ పటేల్ పెందుర్ రమేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.





## జీపీఓ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల నియామక పరీక్షకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చాణక్య హై స్కూల్ (రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో) లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెల్‌ఫోన్ సహా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**కాగజ్‌నగర్, మే 24 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలంలోని బురుదగూడ గ్రామంలో శనివారం మంచినీటి కోసం ఖాళీ బిందెలతో మహి ళలు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. గ్రామంలో గత కొన్ని రో జులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని, దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కాగా గ్రామంలో ఉన్న మంచినీటి పథకాలు సైతం నెలల నుంచి మరమ్మతులకు నోచు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సైతం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు.



# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈనెల 25న జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 83 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి మావలలో నలంద డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను అధిగమించి
# ఆర్టీసీలో కొలువు సాధించి

**ఇంద్రవెల్లి, మే 24 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండలం ముత్నూర్‌కు చెందిన నిర్గుల్‌వార్ మోరేశ్వర్ గౌడ్ 28 ఏళ్ల వయస్సులోనే ఆర్టీసీలో డ్రైవర్ గా కొలువు సాధించాడు. చిన్న వయసు లోనే తండ్రి అనారోగ్యంతో మరణించగా, తల్లికి తోడుంటూ ఆయనే కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇది వరకు ప్రైవేటు వాహనము నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. ఇటీవలే ఆర్టీసీలో డ్రైవర్ ఉద్యోగాల నియామకానికి అప్లై చేయాగ ఉద్యోగం రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల పాటు ట్రైనింగ్ పూర్తి చేసి అన్నింటిలో రాణించాడు. ప్రస్తుతం ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో బస్సు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. భగవంతుడి దయ వల్ల తాను పడిన కష్టానికి తగిన ఫలితం లభించిందని ఆయన మనస్ఫూర్వకంగా



సంతోషిస్తున్నాడు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా బాధ్యతతో విధులు నిర్వహిస్తాననీ, ప్రయాణికులను గమ్యానికి చేరుస్తూ అటు ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మోరేశ్వర్ గౌడ్ తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ఖానాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
మండలంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, పిఏసిఎస్ డైరెక్టర్ గంగన్న, గంగ నరసయ్య, సత్యం, సంతోష్, శంకర్, గంగాధర్, శంకర్, మీర్జా బేగ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.







### గ్రామపాలన అధికారుల పరీక్షను
# పకడ్బందీగా నిర్వహించాలి
**కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సులో సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్**

**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన జరుగనున్న గ్రామపాలన అధికారుల రాత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సి.సి.ఎల్.ఎ. కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.ఎల్.ఎ. కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1.30 గం॥ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి లోటుపాట్లకు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పరీక్షలో మాస్ కాపీయింగ్, ఇతర ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో కృషి చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గ్రామపాలన అధికారుల పరీక్ష కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లపై చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేని విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, హెల్త్ కిట్లు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, మండల తహశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకురావడం, ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాల కల్పన, సరిపడా సిబ్బందిని నియామకం, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియ అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీలకులు, సిట్టింగ్ స్క్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో నిర్వహించే పరీక్షకు 155 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని తెలిపారు. జిల్లాలో గ్రామపాలన పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల తహశిల్దార్ రఫతుల్లా, విద్యాశాఖ పరిశీలకులు సత్యనారాయణ, ముఖ్య పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

**ఖానాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్ అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా, తూకంలో ఆలస్యం జరగకుండా, వర్షాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన ఏర్పాట్లు సమీక్షించి ఎప్పటికప్పుడు ధాన్యం సేకరించేలా అక్కడి కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయనతో పాటు మార్కెట్ కమిటీ సిబ్బంది కలిసి సుర్జాపూర్, బాదనకుర్తి, మస్కాపూర్, కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణచందా, సోన్, సారంగాపూర్ దిలవార్పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన 158 మంది లబ్ధిదారులకు 45 లక్షల 41 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న వారు సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, జిల్లా, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్ ప్రాక్టీస్ చేస్తూ దొరికిన విద్యార్థులు

**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు చిట్టీలు రాస్తూ దొరికారని అబ్జర్వర్ రంజిత్ శనివారం పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ పరీక్షలు యధావిధిగా పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవాలు జయప్రదం చేయండి



**రెబ్బెన, మే 24 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబరం (రజతోత్సవాలు) కార్యక్రమంలో జర్నలిస్టులు జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా కన్వీనర్, తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) జిల్లా ఇన్చార్జ్ రవి నాయక్ పిలుపునిచ్చారు. రెబ్బెన మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ వద్ద శనివారం సాయంత్రం తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) వాల్ పోస్టర్లను రెబ్బెన మండల జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ 31న నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 25 వసంతాల సంబరాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తూర్పు జిల్లా అధ్యక్షుడు రామస్వామి, రెబ్బెన ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఇప్ప పోచయ్య, రెబ్బెన మండల జర్నలిస్టులు దాసు బాబు, సాయి సుప్రజ్, ధర్మేందర్, కస్తూరి రమేష్, సాయిబాబా, శ్రీనివాస్, రామదాసు, సంతోష్, ప్రదీప్, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.



### ఇందిరా మహిళా క్యాంటీన్ను
## పరిశీలించిన అడిషనల్ డీఆర్డీఏ

**బోథ్, మే 24 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలం పొచ్చెర ఎక్స్రోడ్డు వద్ద నిర్వహిస్తున్న ఇందిరా మహిళా క్యాంటీన్ పనితీరును శనివారం ఆదిలాబాద్ ఎడిషనల్ డీఆర్డీఏ గోవిందరావు పరిశీలించారు. క్యాంటీన్ మహిళా సంఘ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. హోటల్లో వండుతున్న వంటలను హోటల్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన్ ను మరింత అభివృద్ధి చేసి ఆర్థికంగా రాణించాలని సూచించారు.

## నేడు రక్తదాన శిబిరం

**బెల్లంపల్లి, మే 24 (ప్రభాత సమాచారం)**
మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం. 10: 30 నుండి 2: 30 గంటల వరకు. బెల్లంపల్లి పట్టణంలోని మహేశ్వరి భవన్ లో రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు శిబిరం కెప్టెన్ అఖిల్ జావర్, కన్వీనర్ రాజేందర్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ఈ నెల 26న లైసెన్స్డ్
## సర్వేయర్లకు శిక్షణ

**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని శ్రీఉపోదయ ఉన్నత పాఠశాలలో ఈ నెల 26న ఉదయం 10 గంటల నుండి మొదటి బ్యాచ్ కోసం ఎంపిక చేయబడిన లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఎస్.ఎస్.సి., విద్యార్హత, కమ్యూనిటీ సర్టిఫికెట్లు నిజ ప్రతులతో పాటు ఒక సెట్ నకలు ప్రతులతో సకాలంలో హాజరు కావాలని, సివిల్ సర్జన్చే జారీ చేయబడిన శారీరక ధృఢత్వ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు.

# మెరుగైన వైద్యసేవలందించాలి
### ప్రభుత్వాసుపత్రిలో ఎక్స్రే సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి

**నర్సాపూర్ (జి), మే 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం నర్సాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్రే సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి వెంబడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానికంగా ఉన్న ఈ హాస్పిటల్ను గత ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలో మాత్రం చేపట్టలేకపోయిందన్నారు. కనీస వసతులు, సిబ్బంది కొరత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

**కొనుగోలు కేంద్రాల పరిశీలించిన ఎమ్మెల్యే..**
మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. తడిసిన ధాన్యను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని, త్వరితగతిన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని, అధిక తూకం, రైస్ మిల్లులో కటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, చంద్రకాంత్, మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్,స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అర్జున్, నాయకులు రాంశంకర్ రెడ్డి, మహిపాల్,దత్తురాం, రాజేందర్, రాజుతో పాటు వైద్య అధికారులు రాజేందర్, ప్రమోద్ చంద్రరెడ్డితో పాటు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**లక్షెట్టిపేట, మే 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యం లో ఐదు రోజులుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శి క్షణ ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్యంపైనే ప్రత్యేక దృష్టితో ముందుకు



సాగుతోందన్నారు. మన ప్రాంతంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాద్యమం ఉండేట్లు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ముందుగా ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డీఎంఎఫ్‌టీ నిధులు ప్రత్యేకంగా విద్యార్థులను దృష్టిలో పె ట్టుకుని బడుల్లో మౌలిక వసతులకు నిధులు సమకూర్చామన్నారు. ఉపా ధ్యాయుల సంఖ్య కొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉందని ఒక్కో టీచర్ సు మారు 16సబ్జెక్టులు చెప్పడంతో ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీఈవో యాదయ్య, ఎంఈవో శైలజ, రిసోర్స్ పర్సన్స్ పింగిళి వేణుగోపాల్, బండ శ్రీనివాస్, గిరిధర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## తొలగించిన చోటే బౌద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**ఇంద్రవెల్లి, మే 24 (ప్రభాత సమాచారం)**
బౌద్ధ అనుయాయులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, బుద్ధుని విగ్రహాన్ని తొలిగించడం సరైనది కాదని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కార్యదర్శి వాగ్మారే కాంరాజ్ అన్నారు.శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రాళ్ల బోరిగాం గ్రామంలో బుద్ద జయంతి రోజున కొందరు మతోన్మాదులు బౌద్ధ అనుయాయులపై దాడి చేయడం యావత్ సమాజానికి సిగ్గు చేటని అన్నారు.ప్రపంచానికి శాంతి, అహింస,కరుణ,మైత్రి ను పంచిన తథాగత సిద్ధార్థ గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని అధికారులు తొలగించడం దేనికి సంకేతమని అన్నారు.బుద్ధుడు విగ్రహాన్ని తొలిగించిన చోటే మళ్ళీ ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆర్డిఓపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. బౌద్ధులపై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్,జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యదర్శి సోన్ కాంబ్లే బాబాసాహెబ్,మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు కాంబ్లే అతీష్ కుమార్,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షుడు పవార్ శివాజీ,భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,దళిత సంఘాల నాయకులు సూర్యవంశీ గణేష్, గాయక్వాడ్ రాందాస్, సోన్ కాంబ్లే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**సారంగాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సిరిపెల్లి గ్రామం నుండి బంద్రేవ్ తండా వంకు ఐటిడిఏ నిధులతో రూ.75 లక్షలతో నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, నాగపూర్ పీఆర్ రోడ్డు నుండి దేవితండా వరకు రూ.37 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్,మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ముత్యం రెడ్డి, రాజేందర్ రెడ్డి,



సాహెబ్ రావ్, రాజేశ్వర్ రెడ్డి, నాయకులు నారాయణ, విలాస్, ప్రకాష్, వీరయ్య, పోతన్న, నర్సయ్య, రాజు రెడ్డి, తిరుమల చారి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, శేఖర్ గౌడ్, వినోద్, గద్దర్, జగదీష్, చాణక్య, నవీన్ పాల్గొన్నారు.

## వర్షాలతో రైతులు ఆందోళన చెందొద్దు



**ముథోల్, మే 24 (ప్రభాత సమాచారం)**
అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం వానల్ పాడ్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తేమ శాతం పేరుతో రైతులను వేధించవ ద్దన్నారు. లారీలను సత్వరం రప్పించి, కొనుగోలు కేంద్రా ల్లో ఉన్న వరి ధాన్యాన్ని తరలించవలసిందిగా అధికారుల కు సూచించారు. హమాలీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుచేసుకొని ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాల ని సూచించారు. రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రైతులకు సంబంధించిన పూర్తిస్థాయి ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తానని, అవసరమైతే రైతుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. బిజెపి నాయకులు ఉన్నారు.



## మహిళా శ్రేయస్సు కోసమే.. శక్తి అభియాన్ కార్యక్రమం

**ఆదిలాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
మహిళల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ 'శక్తి అభియాన్' చేపడుతుందని పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. శనివారం హైదరాబాదులో నిర్వహించిన 'శక్తి అభియాన్' కార్యవర్గ సమావేశానికి హాజరయ్యారు. భారత దేశంలోనే మహిళలను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం 'శక్తి అభియాన్' ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేషనల్ కో-ఆర్డినేటర్ మణిశర్మ పాల్గొన్నారు.

## జాతీయ భాష హిందీ సేవలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**ఆదిలాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
జాతీయ భాష హిందీ సేవలో జిల్లా డీఆర్పీల పాత్ర అభినందనీయమైనదని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ లోని హిందీ స్కూల్ లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో హిందీ ఉపాధ్యాయులకు జాతీయ భాష సేవా పురస్కారాలను అందించారు. హిందీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హిందీ ఉపాధ్యాయులంతా ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలతో పాఠశాలల్లో విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు నారాయణ

**రామకృష్ణాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్‌లోని క్యాతనపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయనను నియమిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయిలో కమిటీని ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో క్లబ్ నాయకులు రాజు, భవిష్యత్, సాయిసృజన్, శ్రీనివాస్, మామిడాల రవీందర్ పాల్గొన్నారు.



## ఆసుపత్రి భవన నిర్మాణం పనుల పరిశీలన



**లక్షెట్టిపేట, మే 24 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న 30పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులతోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళా శాల భవన నిర్మాణం పనులను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజికవర్గ ప్రజలకు ఒక్క పైసా ఖ ర్చు లేకుండా పూర్తి స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే ల క్ష్యం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కావాల్సిన వసతులు, సామగ్రిని ఆ శాఖ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి వైద్యులు సురేష్, స్రవంతి, పవిత్ర, కృష్ణ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఆరీఫ్, పార్టీ మండల అద్యక్షుడు పింగిళి రమేష్, సీనియర్ నాయకులు చెల్ల నాగభూషణం, పూర్ణచందర్‌రావు, దేవేందర్‌రెడ్డి, నలిమెల రాజు, గుత్తికొండ శ్రీధర్, నవాబ్, షాహెద్, చంద్రమౌళి పాల్గొన్నారు.



## ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కుభీర్, మే 24 (ప్రభాత సమాచారం)** ఇంటి పన్ను వసూళ్లపై పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిపిఓ శ్రీనివాస్ సూచించారు. శనివారం కుభీర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి ఖర్చులకు అనుగుణంగా హౌస్‌టాక్స్‌ను పెంచి వసూలు చేయాలన్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అంతకుముందు అంతర్నీ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పనులను పరిశీలించి ప్రతిరోజు క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ సుదర్శన్, ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎంపీఓ మోహన్ సింగ్ తదితరులున్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**ముథోల్, మే 24 (ప్రభాత సమాచారం)** 



నియోజకవర్గంలోని అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని తక్షణం అధికారులు చొరవ తీసుకొని లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ముథోల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి అన్నదాత కు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తరుగు పేరిట రైస్ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని వేగంగా కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ శాతం ఎక్కువ ఉందని రైతుల ధాన్యాన్ని రైస్ మిల్లు కట్ చేయడం కరెక్ట్ కాదని రైతుల మోసగించడం అవుతుందన్నారు. తాత్సారం చేస్తే నియోజకవర్గంలోని రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**వాంకిడి, మే 24 (ప్రభాత సమాచారం)** వర్షాల కారణంగా రహదారి సంబంధాలు. తెగిపోయి రాకపోకలు వీలుకాని గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం మండలంలోని గోండ్‌కొసారా వాగును పరిశీలించా రు. కటౌట్ గ్రామానికి రాకపోకలు కష్టతరంగా మా రుతాయని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన వైద్య సేవలు, నిత్యవసర వస్తు వుల సరఫరాలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

# సాగు ప్రణాళికను రూపొందించుకోవాలి

**మందమర్రి, మే 24 (ప్రభాత సమాచారం)** వాతావరణంలో వస్తున్న మార్పులను బట్టి పంట కాలాలలో మార్పులను పాటించాల్సిన అవసరం ఉందని, దానికి అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించు కోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా శనివారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి, వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు విత్తనాల కొనుగోల్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు, రసీదు తో పాటుగా విత్తనాల సంచులను భద్రపరచుకోవాలని, దీంతో పంట క్రమంలో జరిగే నష్టానికి విత్తన డీలర్ తో పరిహారం పొందవచ్చునని వివరించారు. పచ్చి రొట్టె వినియోగంతో భూసారం పెరడమే కాకుండా భూమిలో మేలు చేసే సూక్ష్మజీవుల చర్యలు మెరుగుపడి, భూమి సారవంతంగా మారుతుందని, దీంతో వేసే పంటకు అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది రైతులు వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీ అగ్రీ స్టాక్ యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఎంపీని అవమానించినందుకు నిరసన



**చెన్నూర్, మే 24 (ప్రభాత సమాచారం)** సరస్వతి పుష్కరాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించకుండా, ఎక్కడా ఫోటో పెట్టకుండా అవమా నించడాన్ని నిరసిస్తూ ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు శనివా రం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత ఎంపీ అయిన వంశీకృష్ణ ఫోటో పెట్టకుండా, ఆయనను ఆహ్వానించకుండా స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బా బు అవమానించారన్నారు. వెంటనే ఎమ్మెల్యేపై అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రోటోకాల్ పాటించని దేవాదాయ శాఖ చీఫ్ సెక్రటరీని సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్, వెంకటి, జనగామ తిరుపతి, లింగంపల్లి మహేష్, దుర్గం వెంకటి, దాసరి కమలాకర్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు ఉపాధ్యాయుల సంఘీభావం

**భీమారం, మే 24 (ప్రభాత సమాచారం)** పాకిస్తాన్‌లోని ఉగ్ర శిబిరాల ఏరివేత కోసం భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు భీమారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. వృత్యంతర శిక్షణ కేంద్రంలో ఉన్న ఉపాధ్యాయులు శనివారం జాతీయ జెండాలతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు. జమ్మూ,కశ్మీర్ లోని పెహల్గంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర ముఠా కాల్పులకు తెగబడి 27 మందిని కాల్చి చంపడం దారుణమైన ఘటన అని ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎంఈవో గోపాల్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మహిళల భద్రతయే.. మా మొదటి ప్రాధాన్యత

**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)** విద్యార్థినిలు మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్టు షీ టీం మహిళా సభ్యులు పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి. నారాయణ స్కూల్ లో పోక్సో చట్టాల మీద, చైల్డ్ మ్యారేజ్, జువెనైల్ చట్టాల మీద గంజా గస్తి ప్రోగ్రామ్ మీద గవర్మెంట్ టీచర్స్ కి అవగాహన కల్పించి, వాళ్ళు పిల్లలకు అవగాహన కల్పించే విధంగా షీ టీం ఎస్ఐ బిట్ల పెర్సిస్ అవాగాహన కల్పించడం జరిగింది. నిర్మల్ లో గంజా పూర్తిగా రూపుమపడానికి ప్రతి ఒక్క టీచర్ తమవంతు సహకారం చేస్తూ సమాచారం ఉన్న లేదా తమ వద్ద చదువుకునే పిల్లల నడవిడక అనుమానాస్పదంగా ఉంటే వెంటనే 8712659599 అనే నంబర్‌కు సమాచారం అందించగలరని అని తెల్పినారు. మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712659550 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, మహిళ భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత అని,విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోనెటట్లు ప్రోత్సాహించ మని జిల్లా షీ టీం అధికారి ఎస్ఐ పెర్సిస్ నారాయణ స్కూల్‌లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో పెర్సిస్ ఎస్ఐ, షి టీం సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల స్వాధీనం

**ఇచ్చోడ, మే 24 (ప్రభాత సమాచారం)** మండలంలోని కోకస్‌మన్నూర్, ఇస్లాంనగర్ గ్రామాల్లో ఆదిలాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆధ్వర్యంలో శని వారం నకిలీ విత్తనాలు పట్టుకున్నట్లు తెలిసింది. ఉద యం 8 గంటలకు ఏకకాలంలో దాడులు నిర్వహించి నకిలీ బీజీ-3 విత్తనాలను పట్టుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో 18 నకిలీ విత్తనాల బ్యాగులతో పాటు ముగ్గురిని అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు తెలి సింది. ఈ విషయమై స్థానిక ఎస్సై పురుషోత్తం వివ రణ కోరగా ఆకస్మికంగా దాడులు జరిపిన మాట వాస్తవమన్నారు. విచారణ కొనసాగుతుందన్నారు.

# గంజాయి పట్టివేత ముగ్గురిపై కేసు



**బెజ్జూర్, మే 24 (ప్రభాత సమాచారం)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మం డలం కృష్ణ పల్లి సమీపంలో మూడున్నర కిలోల గంజాయిని శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్ పర్యవేక్షణ కౌటాల సిఐ ముత్యం రమేష్, కాగజ్ నగర్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెజ్జూర్ మండలం కృష్ణపల్లి సమీపంలో మూడున్నర కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. మహారాష్ట్ర నుంచి మంచిర్యాలకు బెజ్జూరు మం డలం సులుగు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సీడం సంతోష్ తోపాటు మరో ఇద్దరు మహీంద్రా, రాజు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సిడం సం తోషం అరెస్టు చేయగా, మహేంద్ర, రాజు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు . మోటార్ సైకిల్ పై గంజాయి అక్రమంగా తరలిస్తుండగా, పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. మహారాష్ట్ర నుంచి మంచిర్యాలకు గంజాయి తరలిస్తే, రూ10000 ఇస్తా మని అంగీకరించడంతో తరలించినట్లు సంతోష్ ఒప్పు కున్న ట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలి పారు. ఈ గంజాయి విలువ రూ86,970 ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ విలువ 25 వేలు ఉంటుందని మోటార్ సైకిల్‌సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించి నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామ ని ప్రజల సమాచారం ఇవ్వా లని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతా మని ఆయన తెలిపారు.

# అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు



**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి మంత్రి సీతక్క, అటవీ శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి నదీంతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఆర్డీవో లోకేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అటవీ శాఖ అనుమతుల జారీ, అటవీ ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల పరిధిలో చేపట్టే రహదారి నిర్మాణ పనులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారులతో సమీక్షించి చేపట్టిన చర్యలు, పనుల పురోగతిపై ఈ నెల 28వ తేదీలోగా నివేదిక అందించాలని సూచించారు. కలెక్టర్ వెంకటేశ్ద్రే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను అనుసంధానం చేస్తూ జిల్లాలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులలో అవసరమైన అటవీ అనుమతుల కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## శాశ్వత భవనం నిర్మించాలి

**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నిర్మల్‌లో శాశ్వత భవన నిర్మాణం చేపట్టా లని కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి శ్రీనివాస్ డీఎంఈ నరేంద్రకుమార్ను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కోసం బస్సు వేయాలని, టీచింగ్ ఫ్యాకల్టీని నియమించాలని, కళాశాలలో మంటలు ఆర్పే పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి డీఎంఈ సానుకూలంగా స్పందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మనోజ్కుమార్ ఉన్నారు.

## ఏరియాలో పర్యటించిన కార్పొరేట్ జీఎం



**మందమర్రి, మే 24 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియాలో సింగరేణి కార్పొరేట్ జీఎం(ఐ అండ్ పీఎం) మధుసూదన్ శనివారం పర్యటించారు. జీఎం కార్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి ఉత్పత్తి ఉత్పాదకతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో రక్షణ పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌ను ఏరియా జీఎం దేవేందర్తో పాటు అధికారులు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏస్వోటు జీఎం విజయ్ ప్రసాద్, ఇంజనీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## బాలల సంరక్షణకు పాటుపడాలి

**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
బాలల సంరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీపీవో మహేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో రెండో విడత ఉపాధ్యాయుల శిక్షణలో భాగంగా టీ చర్లకు పోక్సో చట్టం 2012పై అవగాహన క ల్పించారు. ఆయన మాట్లాడుతూ లైంగిక దాడులకు గురైన బాలలను గుర్తించడానికి అనుసరించే విధానా లపై సూచనలు చేశారు. సమస్యలను పరిష్కరించుకు నేందుకు 1098 హెల్ప్ లైన్ను వినియోగించేలా వారికి మెలుకువలు నేర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, టీచర్లు పాల్గొన్నారు.



## ప్రయాణికుల సమస్యలను పరిష్కారిస్తాం



**నిర్మల్, మే 24 (ప్రభాత సమాచారం)**
ప్రయాణికుల సేవే ప్రథమ కర్తవ్యంగా టీజీ ఆర్టీసీ ప్రజల అభిప్రాయాలు కనుగుణంగా బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. శనివారం డయల్ యువర్ డిఎంలో వచ్చిన ప్రశ్నలకు జవాబులను అందించారు. నిర్మల్ డిపో పరిధిలోని గుమ్మిరాల నుండి ఎరగట్ల వరకు బస్సు నడపాలని పిట్టాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని నిర్మల్ బైంసా రూట్‌లో రద్దీకి అదనంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, గడిచందాకు బస్సు టైమింగ్ మార్చాలని, ఓలా కుంటాలకు అదనపు ట్రిప్పులను ఏర్పాటు చేయాలని ఫిర్యాదులు వచ్చినట్టు ఆయన తెలిపారు. వీటిని పరిశీలించి ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎకరాకు రూ.30 లక్షలు ఇవ్వాలి



ఆర్డీవో శ్రీనివాస్ రావుకు ఓసీపీ నిర్వాసితుల వినతి

**జైపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
ఇందారం ఓపెన్కాస్టు డంపింగ్ యా ర్డు కోసం సేకరించిన 129 ఎకరాల భూములకు మార్కెట్ రేటుకు అనుగుణంగా రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్వాసిత రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్డీవో శ్రీని వాస్ రావుకు రామారావుపేట, ఇందారం రైతులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఓపె న్కాస్టు డంపింగ్ యార్డు కోసం రామారావుపేట శివారులో 129 ఎకరాలు సేకరించారని, పరి హారం నిర్ణయించకుండా సింగరేణి యా జమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు.రాజీవ్ రహదారికి సమీపంగా ఉన్న విలువైన భూ ములు సింగరేణి యాజమాన్యం తీసుకుంటుంద ని, ప్రస్తుతం ఎకరాకు రూ.కోటి ఉందని పేర్కొన్నారు. యాజమాన్యం రైతులకు సరైన పరి హారం చెల్లించేలా చూడాలని కోరారు. లేదంటే తమ భూములు తమకు ఇవ్వాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నిర్వాసి తులు జిట్ట దేవయ్య, నామాల తిరుపతి, యాదగిరి, సరిత, అక్షత్, సాగర్, సత్తయ్య, వేణుగోపాల్, మధుకర్ ఉన్నారు.

## కార్మికులకు అండగా నిలవాలి



**శ్రీరాంపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనప్రసాద్ తెలిపారు. రసూలపల్లెలోని తన నివాసంలో శ్రీరాంపూర్ డివిజన్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా యజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి పథకం అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. అలవెన్సులపై ఆదాయ పన్ను రీయింబర్స్మెంట్, రూ.25 లక్షల వడ్డీ లేని రుణం తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్నికల వేళ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులకు యూనియన్ పదవులు అప్పగించి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు, కేంద్ర కమిటీ నాయకులు భీంరావు గరిగే స్వామి, కలవేన శ్యామ్, ఏనుగు రవీందర్రెడ్డి, జీవనోయల్, తిరుపతిరాజు పాల్గొన్నారు.




పరీక్ష సమర్థవంతంగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం జరగనున్న గ్రామ పాలన అధికారి పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో పూ ర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలు, 9.20 గంటల వరకు ప్రశ్నపత్రాలు తరలించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టీయూహెచ్‌కు తరలించాలని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సాంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహాల నిర్మూలనకు ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ కోరారు. శనివారం ఆసిఫాబాద్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఫోక్స్ చట్టం 2012 పైగా ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పాఠశాలల్లో జరిగే లైంగిక దాడుల నుంచి పిల్లలు తమను తాము రక్షించుకొ నేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ పై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే ఫోక్స్ చట్టంలోని అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఉపాధ్యాయు లు బాలల సంరక్షణ లో తమవంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు.



## చిన్న చిన్న అంశాలకు

# గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు

- ఫారెస్ట్ అధికారులకు మంత్రుల ఆదేశం
- ఉమ్మడి జిల్లాలో తీరనున్న అటవీ ఇబ్బందులు
- జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రుల సమీక్షా సమావేశం
- సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యేలు
- అటవీ ప్రాంత గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటవీ శాఖ ధికారులు సహకరించాలి..



**ఆదిలాబాద్ ప్రతినిధి, మే 24 (ప్రభాత సమాచారం)**
అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, డీఎఫ్ఓలు సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అటవీ సంరక్షణ... గిరిజనుల అభివృద్ధి రెండూ అనివార్యమేనని అన్నారు. నిబంధనలను పాటిస్తూ... అటవీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఫారెస్టు అధికారులు చూడాలన్నారు. మంత్రి సీతక్కతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై మంత్రి కొండా సురేఖ తెలంగాణ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను మంత్రులకు వివరించారు. మంత్రి సురేఖ స్పందిస్తూ... గిరిజనుల బతుకులు మారాలంటే ఆయా ప్రాంతాల అభివృద్ధి జరగాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, వెడ్మ బొజ్జు పటేల్, కోవలక్ష్మి, హరీష్ బాబు మాట్లాడుతూ.. అంగన్వాడీలు, స్కూల్ భవనాలు, ఇండ్లు కట్టుకోవడానికి కూడా ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పగా.. ఆయా ప్రాంతాల్లోని డీఎఫ్ఓలకు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు లోబడి ఉన్నవాటిని పరిష్కరించాలని.. ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ భూమి పరిరక్షణ అవసమేనని... కానీ, అటవీ ప్రాంత ప్రగతి కూడా అనివార్యమన్నారు. ఇక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... తమ ప్రాంతంలో రోడ్లకి పర్మిషన్ ఇవ్వడం లేదని దాంతో రాకపోకలు ఇబ్బంది అవుతున్నదని చెప్పారు. ఈ విషయంపై ఇచ్చిన ప్రతిపాదనలు, వర్క్ సాంక్షన్ వివరాలు తమ వెంటనే అందజేయాలని సంబంధిత డీఎఫ్ఓను మంత్రి సురేఖ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో గిరిజనులు బోర్లు వేసుకుంటే ఎక్కడిక్కడ ఇబ్బందులు పెడుతున్నారని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యేలు నివేదించిన పనుల మీద అధికారులు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు మంత్రి కొండా సురేఖ. వాటిని మరొకసారి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3 వారీగా పనులను పూర్తి చేయాలని మంత్రి సురేఖ చెప్పారు. స్టేజ్-1లో(వెంటనే అయ్యే పనుల) గురించి రెండు, మూడు రోజుల్లో ఒక ప్రత్యేక నివేదిక అందజేయాలని ఆదేశించారు. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సురేఖ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో శనివారం సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు మంత్రి చెప్పగా వారు తమ సమస్యలు వివరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి, ఒక పరిష్కార మార్గాన్ని చూపించాలని అటవీ అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. గిరిజనుల అభివృద్ధికి అటవీ శాఖ ఉన్నతాధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం సౌకర్యాలైన రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్వాడీలు, తాగునీరు, కరెంటు లైన్లు ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. అటవీ చట్టాలపేరు మీద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఆపత్కాలంలో అంబులెన్సులు కూడా వెళ్లలేక పోతున్నాయని మంత్రి సురేఖ, సీతక్కలు ఆవేదన వ్యక్తం చేశారు.



**అడవుల సరిహద్దుల్లో ఉండాల్సిన చెక్ పోస్టులు...**
గ్రామాల్లో ఏర్పాటు చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాము పంపే రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను పెండింగులో పెట్టడం సరికాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను బట్టి అనుమతులు ఇవ్వకుండా కావాలనే తమ ఫైళ్లని అటవీ అధికారులు పెండింగ్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో, అభివృద్ధి కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అటవీ చట్టాలు చెబుతున్నాయని, 1980 కంటే ముందు ఉన్న పల్లెల్లో రహదారులుంటే... అవి పాడైతే అక్కడ మరమ్మతులు చేపట్టవచ్చని, అవసరమైన చోట కొత్త రహదారులు నిర్మించవచ్చని అటవీ చట్టాలు చెబుతున్నాయన్నారు. అయినా అటవీ అధికారులు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారని అడగ్గా... ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలకు సవివరంగా సమాధానాలు తెలుపాలని మంత్రి అన్నారు. అటవీ శాఖ నిబంధనలు అడ్డుగా ఉంటే.. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతులు తెప్పించాలని సూచించారు. అటవీ మీద ఆధారపడ్డ ఆదివాసీ గిరిజనులు అటవీ ఉత్పత్తులు సేకరించవచ్చని అటవీ చట్టమే స్పష్టం చేస్తుందన్నారు. అయినా తునికాకు, ఇప్పపువ్వు, పండ్ల సేకరణకు వెళ్లిన ఆదివాసీలను... గిరిజనులను ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని అటవీ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులు సేకరించడం గిరిజనులకు ఉన్న హక్కు అని... కేవలం వాటి కోసం అడవిలోకి వచ్చేవారిని ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. నిబంధనలకు లోబడే అధికారులు వ్యవహరించాలని చెప్పారు. అటవీ భూమిని పరిరక్షించాలని, అదే సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నారు. ఈ రెండింటినీ సమన్వయం చేసేలా అన్ని శాఖ అధికారులు వ్యవహరించాలన్నారు మంత్రి కొండా సురేఖ.

గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు.



ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.

**మంత్రి సురేఖ, సీతక్కలకు**
**ఆదిలాబాద్ ఎమ్మెల్యేల ప్రత్యేక ధన్యవాదాలు**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు అటవీ ప్రాంత ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, కోవలక్ష్మి, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ అటవీ ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకునేందుకు అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్, డీఎఫ్ఓలతో మీటింగ్ ఏర్పాటు చేసి సమన్వయ పరిచినందుకు థ్యాంక్స్ చెప్పారు. తమ ప్రాంత సమస్యలపై మంత్రి సురేఖ, సీతక్కలు సానుకూలంగా స్పందిస్తున్నారని సమావేశంలో మాట్లాడారు. ఎక్కడ అటవీ శాఖ అధికారులతో తమకు సమన్వయ లోపం వచ్చినా మంత్రి సురేఖకి చెబితే తమకు సహకారం అందజేస్తున్నారని ఎమ్మెల్యేలు పునరుద్ఘాటించారు.

**అటవీ అనుమతులకు ప్రత్యేక చర్యలు**
**గిరిజనుల అభివృద్ధికి కృషి**
**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**
అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అహ్మద్ నదీంతో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొండా సురేఖ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అనుమతులు మంజూరు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, తాగునీటి సరఫరా, విద్యుత్, పాఠశాలలు, ఆస్పత్రులు ఇతర అభివృద్ధి పనుల కోసం సమర్పించిన ప్రతిపాదనలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల పరిధిలో చేపట్టే రహదారుల పనులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో అటవీ నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయాలన్నారు. అవసరమైతే అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలని తెలిపారు. పనుల పురోగతిపై ఈనెల 28లోగా నివేదిక ఇవ్వాలని సూచించారు.



## రైతులను ఇబ్బంది పెడితే సహించం

- పోడు భూముల్లో పంట సాగు చేస్తున్న రైతులకు ఇబ్బంది పెట్టొద్దు
- కవ్వాల్ టైగర్ జోన్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఎత్తి వేయాలి
- భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలి
- 3-ఫేస్ కరెంట్‌కు అనుమతులు ఇవ్వాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
పోడు భూముల్లో పంట సాగు చేస్తున్న రైతులకు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో మంత్రులు సీతక్క, సురేఖ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేసి, అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఏసీ రూముల్లో విధులు నిర్వహిస్తు, క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులను పావులుగా వాడుకొని ప్రజలకు ఇబ్బందులు చేయడం సమంజసం కాదన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి సమస్యలు చూసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో మంజూరైన బోరు బావులను వేయడానికి తప్పని సరిగా అనుమతులు ఇవ్వాలన్నారు. కవ్వాల్ టైగర్ జోన్‌లో భారీ వాహ నాలకు సైతం అనుమతులు ఇవ్వాలని, అటవినే నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్న ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తే ప్రజలే తిరుబాటు చేస్తారని స్పష్టం చేశారు. వెదురు, బీడీ ఆకుతో జీవనాన్ని గడిపే ఆదివాసులకు ఇబ్బంది పెట్టోదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 3 ఫేస్ కరెంటుతో పాటు సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇండ్లు పనులకు అడ్డుకోవద్దన్నారు. అల్లంపల్లి, వాయిపేట, అంకేనారాయధరీ లాంటి అటవీ గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దన్నారు. అటవీ శాఖ అధికారులు అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే సహించమని, తిరుగుబాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అటవీ శాఖ ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేన్స్ ఫెస్టివల్‌లో అదరగొట్టిన ఆలియా..

బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ కేన్స్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై అదరగొట్టింది. పీచ్ కలర్ డ్రెస్‌లో స్టన్నింగ్ లుక్స్‌తో వావ్‌గా అనేలా ఉంది. కేన్స్ ఫెస్టివల్‌లో ప్రదర్శించిన ఫ్రాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ కేన్స్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై అదరగొట్టింది. పీచ్ కలర్ డ్రెస్‌లో స్టన్నింగ్ లుక్స్‌తో వావ్‌గా అనేలా ఉంది. కేన్స్ ఫెస్టివల్‌లో ప్రదర్శించిన ఫ్రాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## నాని హిట్ 3 ఓటీటీలోకి వచ్చేది ఆ రోజే..

హీరో నాని, శైలేశ్ కొలను దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ హిట్ 3. ఈ సినిమా మే 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్‌ను బద్దలుకొట్టింది. సినిమా హిట్ కొట్టడంతో భారీగా కలెక్షన్లను కూడా రాబట్టింది. తొలిరోజే రూ. 40 కోట్ల వసూళ్లతో అద్భుతమైన ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరింది. ఈ మూవీ ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయ్యింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 29వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి అలరించింది. అలాగే రావు రమేశ్, సూర్య శ్రీనివాస్, అదిల్ పాలా ముఖ్య పాత్రల్లో నటించారు. హిట్ 2 కి సీక్వెల్‌గా హిట్ 3 వచ్చింది. ఇందులో హీరో నాని అర్జున్ సర్కార్ పాత్రలో ఒక ఐపీఎస్ అధికారిగా నటించాడు. జమ్మూ కశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఒక క్రూరమైన హత్య కేసు వస్తుంది. దీన్ని ఛేదిస్తున్న సమయంలో దేశంలో ఇంకో 13 హత్యలు జరిగాయి. వీటిని ఎలా ఛేధించాలని చూస్తుండగా.. దీని వెనుక ఒక పెద్ద నెట్‌వర్క్ ఉన్న సంగతి తెలుస్తుంది. దీన్ని గురించి తెలుసుకునే లోపు విశాఖకి అర్జున బదిలీ అవుతాడు. విశాఖ వెళ్లిన తర్వాత ఈ కేసును ఎలా ఛేధించారు? అసలు దారుణంగా హత్యలు ఎవరు? ఎందుకు చేస్తున్నారు? అనేది మూవీ స్టోరీ.



# మిల్కీబ్యూటీకి కోట్లలో లాస్..

హీరోయిన్‌గా క్రేజ్ తగ్గిపోవడంతో తమన్నా ఇప్పుడు ప్రత్యేక ఐటమ్ నంబర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. సినిమాల కంటే వీటి ద్వారానే భారీగా అందుతుండటంతో మిల్కీ బ్యూటీ గత కొంత కాలంగా వీటికే పరిమితమవుతూ వస్తోంది. క్రేజీ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ అప్పుడప్పుడు వివాదాస్పద ఓటీటీల్లోనూ మెరుస్తూ వైరల్ అవుతున్న తమన్నా చుట్టూ ఇప్పుడు కొత్త వివాదం మొదలైంది. దీని కారణంగా తాను అందుకున్న భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించాలనే భయం తనని ఇప్పుడు వెంటాడుతోంది. వివరాల్లోకి వెళితే.. కన్నడ నాట పాపులర్ అయిన సోప్ మైసూర్ సాండల్. గత కొన్ని దశాబ్దాలుగా కస్టమర్ల నమ్మకాన్ని సొంతం చేసుకుని దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధికంగా సేల్ అవుతోంది. దీన్ని ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ప్రభుత్వ ఆధీనంలో గత కొన్ని దశాబ్దాలుగా సాఫీగా సాగుతున్న మైసూర్ సాండల్ అమ్మకాలని ఉత్తరాదిలోనూ పెంచాలని, ఈ సోప్‌ను ఉత్తరాది వారికి కూడా చేరువ చేయాలని కర్ణాటక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే మైసూర్ సాండల్‌ను ఉత్తరాదిలో ప్రమోట్ చేయడం కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకుంది. ఇందు కోసం తనకు రూ.6.20 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే ఇప్పుడు కన్నడ నాట ప్రధాన సమస్యగా మారింది. దీనిపై వివిధ పార్టీల వారు, ప్రజా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగించాల్సిందేనని పట్టుబడుతున్నాయి. కానీ తమన్నా మాత్రం పెద్ద డీల్ కావడంతో ఇది చేజారి పోతే ఎలా అని మథనపడుతోందట. కానీ కన్నడ సంఘాలు మాత్రం తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఫైట్ చేస్తున్నారు. అక్కడ లోకల్ ఫీలింగ్ పీక్స్‌కు చేరడం వల్లే తమన్నాని తప్పించాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. రెండు మూడు సినిమాలకు వచ్చే డబ్బు ఈ ఒక్క డీల్‌కే వస్తుండటంతో ఎక్కడ డీల్ క్యాన్సిల్ అవుతుందోనని తమన్నా టెన్షన్ పడుతోందట.

## డైరెక్టర్‌ను వదిలేది లేదు

హీరోయిన్ పూనమ్‌కౌర్ వరుసగా వార్తల్లో నిలుస్తూ వైరల్ అవుతోంది. కొన్ని నెలల క్రితం పవన్ కల్యాణ్‌పై నర్మగర్భ వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించిన పూనమ్ ఇప్పుడు వరుస పోస్టులతో దర్శకుడు త్రివిక్రమ్ వెంటపడుతూ షాక్ ఇస్తోంది. గత కొంత కాలంగా సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ వస్తున్న పూనమ్ ఉన్నట్టుండి మళ్లీ దర్శకుడు త్రివిక్రమ్‌పై దాడి చేయడం మొదలు పెట్టింది. త్రివిక్రమ్ విషయంలో తనని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నా ఎక్కడా తగ్గేదిలే అన్నట్టుగా వ్యవహరిస్తోంది. తాజాగా సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా ఆసక్తికరమైన పోస్టుని షేర్‌చేసి షాక్ ఇచ్చింది. `నేను ఇదివరకే చెప్పాను. అయినప్పటికీ మళ్లీ చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను. ఆ తరువాత ఆమెను మళ్లీ కలవలేకపోయాను. కాస్త బిజీగా ఉన్నారని డిస్టర్బ్ చేయొద్దని అన్నారు. నేను ఎవరి పేర్లు చెప్పలేదన్నారు. ఇప్పుడు క్లియర్‌గా చెప్తున్నాను. త్రివిక్రమ్ శ్రీనివాస్ పై నేను కంప్లైంట్ చేశాను. ఎవరైతే రాజకీయ అండదండలతో తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను. మెయిల్ చేసినట్లుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడాను. థ్యాంక్యూ. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా నా దగ్గర ఉన్నాయని రాసుకొచ్చారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. అయితే తాను పెట్టిన పోస్ట్ పై ఇటీవల పూనమ్ కౌర్ ఒపీనియన్ పోల్ నిర్వహించింది. `నేను డైరెక్టర్‌కు వ్యతిరేకంగా పోరాడటం నిజమేనని మీరు నమ్ముతున్నారా?.. నేను నా కోసం ఫైట్ చేయడం లేదు` అంటూ ఒపీనియన్‌పోల్ ని పోస్ట్ చేసింది. దీనికి నెటిజన్‌ల నుంచి భారీ స్పందనే లభించింది. కేవలం 28 శాతం మంది మాత్రమే వ్యతిరేకించారు. ఇన్ స్టా స్టోరీస్‌లో పూనమ్ పెట్టిన ఈ పోస్ట్‌కు భారీ స్పందన లభించడంతో ఇకపై పూనమ్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుందా? అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పూనమ్ కౌర్ దగ్గర నిజంగానే ఆధారాలున్నాయా? ఉంటే అవి ఎలాంటి సంచలనం సృష్టించే అవకాశం ఉంది?..దీనిపై త్రివిక్రమ్ ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారు? అని సర్వత్రా చర్చ జరుగుతోంది.



# అటవీ అనుమతులకు ప్రత్యేక చర్యలు

అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క







**ఆదిలాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్అండ్బీ, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనుల్లో అటవీశాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులు పరిష్కరిస్తామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులతో శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అటవీ అనుమతులు రాకపోవడంతో అభివృద్ధి పనుల్లో తీవ్ర జాప్యం అవుతుందని ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్ మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను త్వరలోనే పరిష్కరించి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని వారు భరోసానిచ్చారు. ఆయా శాఖలు సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. కాగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాజర్షి షా ఈ వీసీలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ నుంచి ఇంద్రవెల్లి రోడ్డు, ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ నుంచి సిరికొండ మండలం వాయిపేట్ రోడ్డుకు సంబంధించిన అనుమతులు పెండింగ్‌లో ఉన్నట్లుగా మంత్రులకు వివరించారు.



## అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు

**ఆదిలాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి మహ్మద్ వాజీద్ అలీ అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం అందిన దరఖాస్తులకు సంబంధించిన సర్వేను మావల మండల పరిధిలోని షాద్‌నగర్, కైలాస్‌నగర్ కాలనీల్లో రెవెన్యూ సిబ్బంది శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సర్వే తీరును పరి శీలించారు. పలువురు దరఖాస్తుదారుల కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ రాథోడ్ బాబుసింగ్, సీనియర్ అసిస్టెంట్ వినోదారావు, రికార్డు అసిస్టెంట్ వెంకన్న తదితరులున్నారు.

## ఎస్టీపీపీలో వర్క్స్ కమిటీ సమావేశం నిర్వహించాలి

**జైపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**



ఎస్టీపీపీలో వర్క్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అ ధ్యక్షుడు రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2016-20 వరకు స్టీగ్ కంపెనీ నుంచి కార్మికులకు ఫుల్అండ్ ఫైనల్ సెటిల్మెంట్ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఒక్కో కార్మికుడికి రూ.70వేలకు పైగా వస్తాయని, ఆ డబ్బులు సింగరేణి యాజమాన్యం కాజేసిందా అని ప్రశ్నించారు. పవర్మేక్ కంపెనీ సబ్ కాంట్రాక్టు వీవీఆర్ అనే కంపెనీ 2016-23 వరకు కార్మికులకు ఫుల్అండ్ ఫైనల్ సెటిల్మెంట్ చేయలేదన్నారు. కంపెనీ నిబంధనలు ప్రకారం బోనస్ 8.33 ఇవ్వాలని అలా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పవర్మేక్ కంపెనీ వెంటనే డబ్బులు చెల్లించాలని లేకపోతే కార్మికులు ఆందోళన చేపడుతారని హెచ్చరించారు.

## మళ్లీ వర్షం.. తడిసిన ధాన్యం

**ఖానాపూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మోస్తారు వర్షం కురిసింది. వర్షంతో కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉంచిన వరి ధాన్యం తడిసింది. తడిసిన ధాన్యాన్ని కొనాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకాశంలో మబ్బులు తీవ్రంగా ఉండడంతో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.



## నడుమునొప్పి భరించలేక ఆత్మహత్య



**తానూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
నడుమునొప్పి భరించలేక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్సై భానుప్రసాద్ కథనం ప్రకారం.. మండలంలోని వడఝురి(బి) గ్రామానికి చెందిన గరికే లక్ష్మణ్ (29) రెండేళ్లుగా నడుమునొప్పితో బాధపడుతున్నాడు. గతేడాది శస్త్రచికిత్స చేయించుకున్నా నయం కాలేదు. ఆ తర్వాత వ్యవసాయ పనులు చేస్తుండగా కట్ల పాము కాటేసింది. కాళ్లవాపు తగ్గలేదు. వైద్య పరీక్షలు నిర్వహించుకోగా వ్యాధి నయం కాలేదు. అటు నడుమునొప్పి, ఇటు కాళ్లవాపు తగ్గకపోవడం తీవ్ర మనస్తాపంతో శుక్రవారం సాయంత్రం వ్యవసాయ పొలానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. రాత్రయినా లక్ష్మణ్ ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి బాలాజీ వెతుకుంటూ వ్యవసాయ పొలానికి వెళ్లాడు. అక్కడ స్పృహ కోల్పోయిన లక్ష్మణు భైంసా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య నాగమణి ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. ఇద్దరు కుమారులున్నారు.

## పాముకాటుతో మధ్యప్రదేశ్ వాసి మృతి

**తాండూర్, మే 24 (ప్రభాత సమాచారం)**
పాముకాటుతో మధ్యప్రదేశ్ వాసి మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వర్కడే విష్ణుప్రసాద్ (52) బతుకు దెరువు కోసం తాండూర్ మండలం రేపల్లెవాడకు వలస వచ్చాడు. ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులో కూలీ పనులు చేస్తూ రేపల్లెవాడలో అద్దెకు ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రించిన విష్ణుప్రసాద్ శనివారం తెల్లారేసరికి పాముకాటుకు గురై మృతి చెంది ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి సోదరుడు మాన్సింగ్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## దాబాలో నాసిరకం ఆహార పదార్థాలు

**బోథ్, మే 24 (ప్రభాత సమాచారం)**





సొనాల మండలంలోని ఓ పెట్రోల్ పంపు సమీపంలో గల దాబాలో కుళ్లిన చికెన్, పాడైన గుడ్లు దర్శనమిచ్చాయి. అంతేకాదు దాబాలో తింటున్న ఓ యువకుడి అన్నంలో బొద్దింక వచ్చింది. బోథ్ మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన యువకుడు శనివారం సొనాల మండలం గుట్టపక్కతండా సమీపంలో ఓ పెట్రోల్ పంపు వద్ద ఉన్న దాబాకు వెళ్లాడు. భోజనం చేస్తుండగా అన్నంలో బొద్దింక ప్రత్యక్షంతో కంగుతిన్నాడు. వెంటనే దాబా సిబ్బందిని పిలిచి ఇదేంటని అడిగితే, అనుకోకుండా వచ్చిందని నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేశాడు. యువకుడు పలువురు స్థానికులు, విలేకరులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని తనిఖీ చేయగా బొద్దింక ఉన్న అన్నంతోపాటు, రిఫ్రిజిరేటర్‌లో కుళ్లిన చికెన్ మాంసంతో పాటు పాడైన ఉడకబెట్టిన గుడ్లు కనిపించాయి. అప్పటికే దాబాలో తింటున్న వారు అవాక్కయ్యారు. మధ్యలో భోజనం ఆపివేశారు. భోజనంలో బొద్దింక రావడంపై సదరు సిబ్బందిని అడుగగా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని వారు తెలిపారు.





## యువకుడు బలవన్మరణం

**కుభీర్, మే 24 (ప్రభాత సమాచారం)**
సంతానం కలగడం లేదని మనస్థాపం చెంది ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం కుభీర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. చాకలి సుభాష్ (31) అనే యువకుడు గత ఆరు సంవత్సరాల నుండి పిల్లల కోసం హాస్పిటల్ చుట్టూ తిరిగాడు అయినా సంతానంకలగకపోవడంతో గత కొన్ని నెలలుగా దిగులుగా ఉంటున్నాడు ఈ క్రమంలో సంతానం కలగడం లేదన్న దిగులుతో తీవ్ర మనస్థాపానికి గురైన సుభాష్ శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో చోరీ

**కోటపల్లి, మే 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రొయ్యపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చోరీ జరిగింది. శనివారం ఉదయం కేంద్రం తలుపులు పగులకొట్టి ఉండటంతో స్థానికులు నిర్వాహకురాలు విజయలక్ష్మికి సమాచారం అందించారు. ఆమె అక్కడికి వచ్చి చూడగా కేంద్రంలో 17 పాల ప్యాకెట్లు, 10 పప్పు ప్యాకెట్లు, 5 ట్రేల కోడిగుడ్లను గుర్తుతెలియని దుండుగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.





## సీనియర్ జర్నలిస్ట్
# మునీర్ అస్తమయం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకలజనుల సమ్మె సింగరేణి కన్వీనర్ సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ శనివారం రాత్రి కన్ను మూసారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఒమేగా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆయన చివరకు తుదిశ్వాస విడిచారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రత్యేక వైద్యుల బృందం ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌తో మునీర్ కన్ను మూసినట్లు వైద్యులు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఎండి మునీర్ నాలుగు దశబ్దాలుగా జర్నలిజం వృత్తిలో కొన సాగుతున్నారు. మొదట్లో సింగరేణి లో ఉద్యోగిగా చేరిన ఆయనను జర్నలిస్ట్ గాపనిచేసేందుకు అప్పటి సింగరేణి యాజమాన్యం అభ్యంతరం చెప్పడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి కాలం జర్నలిస్ట్ గాకొనసాగడానికి నిర్ణయించుకొన్నారు.సుదీర్ఘ కాలం ఆంధ్రజ్యోతిలో, కొంత కాలం నమస్తే తెలంగాణ లో పని చేసారు. సింగరేణి లో జరిగిన అనేక ఉద్యమాలకు మునీర్ వెన్నుదన్నుగా నిలిచారు.అనగారిన వర్గాలు, సింగరేణి ప్రజల సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పందించేవారు.తెలంగాణ ఉద్యమం ఉవ్వేత్తునసాగుతున్న తరుణంలో 70వేల మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మెకు కార్మికులను సమాయత్తం చేసి ముందుండి సమ్మెను నడిపించారు. సింగరేణి సకల జనుల సమ్మెకు కన్వీనర్ గా వ్యవహారించారు.ఇదే కాకుండా సింగరేణి విప్లవ సంఘాలతో కలిసి చేసిన పోరాటాలకు ప్రభుత్వాలు ఆయనపై తీవ్ర నిర్భంధాన్ని ప్రయోగించాయి. మునీర్ కొంత కాలం జైలు జీవితం కూడా గడిపారు. ఆయన లేరనే వార్త విని సింగరేణి ప్రాంతం శోకసముద్రంలో మునిగిపోయింది.



# కోట్లు దండుకునే ప్లాన్ వేసిన పీఎస్ఆర్

### ఇండస్ట్రీయల్ పార్కు పేరిట.. దళితుల గొంతు కోస్తున్న ఎమ్మెల్యే - బెదిరిస్తూ.., భూములు లాక్కుంటున్న నేత
### - కోట్లు దండుకుంటు.. రైతులకు ఇచ్చేది రూ. 13.50 లక్షలే - మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తీవ్ర విమర్శలు

మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)



మంచిర్యాల ఎమ్మెల్యే ఇండస్ట్రీయల్ పార్కు పేరిట దళితుల, బీసీలను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిర్యాల కార్పొరేషన్ (గతంలో హాజీపూర్ మండలం) పరిధిలో వేంపల్లి గ్రామ శివారులో సాగు చేసుకుంటున్న వేంపల్లి, ముల్కల్ల, పోచంపాడు రైతుల నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ దళిత, బీసీల భూములు తక్కువ పరిహారం చెల్లించి అధికారులు, అధికార పార్టీ నాయకులు బెదిరించి భూములు లాక్కున్నారని ఆరోపించారు. ఎకరానికి రూ. 13.50 లక్షలు మాత్రమే చెల్లించి అధికార పార్టీ నాయకులు బెదిరించి భూములు లాక్కున్నారన్నారు.

**బెదిరిస్తూ.. భూములు లాక్కుంటున్న నేత...**

దళిత, బీసీ రైతులను బెదిరించి భూములు లాక్కున్న వారికి ఇవ్వాల్సిన డబ్బు(నష్ట పరిహారం) న్యాయంగా చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు డిమాండ్ చేశారు. పరిహారం ఇచ్చినంక ఇండస్ట్రియల్ పార్క్ చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ భయపెట్టి, బెదిరించి వాళ్ల దగ్గర నుంచి అన్యాయంగా భూములు తీసుకుంటే, రేపు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము దళిత, బీసీలకు అండగా ఉంటామన్నారు. బెదిరిస్తూ.., భూములు లాక్కుంటున్న నేతలకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఎవరైనా అక్కడ భూములు కొనుగోలు చేసినా, ఆ భూములను మళ్ళీ దళిత, బీసీలు వారి ఆధీనంలోకి తీసుకుంటారన్నారు.

**కోట్లు దండుకుంటు.. రైతులకు ఇచ్చేది రూ.13.50 లక్షలే..**

కోట్ల రూపాయలు దండుకుంటూ రైతులకు ఎకరాకు కేవలం రూ. 13.50 లక్షలే ఇస్తున్నారని మాజీ ఎంఎల్ఏ దివాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి విలువలో 30 శాతం డబ్బు ప్రభుత్వానికి కట్టి, మిగతా 70 శాతం డబ్బు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చి మీరు భూములు కొనుగోలు చేస్తే, భవిష్యత్తులో మీరు కట్టిన డబ్బులు మీకు తిరిగి రావన్నారు. ఆ భూమి దళిత, బిసిలకు అప్పగించాల్సి వస్తుందన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రోజు ఆ భూమికి ఎంత రేటు ఉంటుందో అంత రేటు అక్కడ కొన్న వ్యాపారస్తులే అక్కడున్న దళిత, బీసీలకు చెల్లించవలసి వస్తుందన్నారు. చెల్లించకపోతే ఆ భూమిని వారు ఆక్రమించుకుంటారని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులు, వివిధ శాఖల అధికారులు పూర్తిగా అండగా ఉంటారన్నారు.

**బెదిరించి భూములు లాక్కున్నారు...**

కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారుల అండతో మమ్ములను బెదిరించి భూములు లాక్కున్నారని భూమి కోల్పోయిన ముల్కల్ల, వేంపల్లి గ్రామాల రైతులు వాపోతున్నారని దివాకర్ రావు బాధితులతో కలిసి మాట్లాడారు. విలేకరుల సమావేశంలో వారు సైతం హాజరై వారి బాధను తెలిపేందుకు వచ్చారని, బెదిరించి భూములు తీసుకున్నారు కాబట్టి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారన్నారు. మాకు ఇష్టం లేకున్నా భయంతోనే మేము ఈ భూములు ఇచ్చి డబ్బులు తీసుకున్నామని, భయభ్రాంతులకు గురై ఒప్పుకున్నామని, మాకు న్యాయం చేయాలని కోరుతున్నారని, వారికి మేము అండగా ఉంటామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గారు, పట్టణ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రూపు రాజకీయం
## కాంగ్రెస్ నేత కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మే 24 (ప్రభాత సమాచారం)



కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయం నడుస్తున్నదని ఆ పార్టీ నేత కోనేరు కోనప్ప విమర్శించారు. పార్టీలో పరిస్థితులు ఘోరాతిఘోరంగా ఉన్నాయని అసంతృప్తి వెళ్లగక్కారు. శనివారం సిర్పూర్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాక్ష్యాత్తు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా కౌటాల బ్రిడ్జి నిర్మాణ పనులకు ఇంత వరకు నిధులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన ఆ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. పదేళ్లలో రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకున్నానని కోనప్ప చెప్పారు. ఇప్పుడు అన్నదాతలను పట్టించుకునే వారేలేరన్నా రు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక అప్పటి పరిస్థితులను బట్టి కాంగ్రెస్ లో చేరానని కోనప్ప పార్టీ కార్యకర్తలతో చెప్పారు. తాను చేరిన తర్వాత గతంలో కంటే ఆ పార్టీ కి ఓట్లు భారీగా పెంచగలిగామన్నారు. కొంత మంది కాంగ్రెస్ నేతలు సిర్పూర్ నియోజకవర్గంపై, నామీద, నాకార్యకర్తల మీద ప్రేమ లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సైకిలిస్టును ఢీ కొన్న ఆటో, తీవ్రగాయాలతో ఒకరి మృతి

జన్నారం, మే 24 (ప్రభాత సమాచారం)



సైకిల్‌పై వెళుతున్న ఓ వ్యక్తిని ఆటో ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందాడు. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్సై రాజవర్ధన్ కథనం ప్రకారం.. మండలంలోని అక్కపెల్లిగూడకు చెందిన గోలి రాజన్న (55) పాత ఇనుప సామాను దుకాణంలో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగించుకుని సైకిల్‌పై ఇంటికి వస్తున్నాడు. జన్నారం వైపు వస్తున్న ఆటో వెనుకవైపు నుంచి సైకిల్‌ను ఢీకొట్టడంతో రాజన్నకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందు కున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని అతడిని జన్నారంలో ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం లక్సెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీ లించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన ఆటో బాదవత్ జనవంత్‌రావుకు చెందినదిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య కళావతి ఫిర్యాదుతో శనివారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉండగా పెళ్లయింది.

**మంచిర్యాలలో చోరీ**

**మంచిర్యాల :** కాలేజీరోడ్‌లో 22న చోరీ జరిగినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాలేజీరోడ్‌కు చెందిన ముక్తా ప్రసాద్ జైపూర్ మం డలం ఇందారంలో రేషన్ షాపులో పనిచేసేవాడు. ప్రసాద్ ప్రతీ రోజు ఉదయం ఇందారం వెళ్లి సాయంత్రం వచ్చేవాడు. ఈనెల 21న ప్రసాద్ భార్య ఇంటికి తాళం వేసి బయటకు వెళ్తూ పక్కనే ఉన్న చందా ప్రసన్న లక్ష్మికి తాళం చెవి ఇచ్చింది. ఈనెల 22న ఉదయం ఇంట్లో బీరువాలో 120 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. సుమారు వీటి విలువ రూ.7.20 లక్షలు ఉంటుందన్నారు. ప్రసన్నలక్ష్మి, మరో వ్యక్తిపై అనుమానం ఉందని బాధితుడు ప్రసాద్ ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో పశువులు మృతి

లక్ష్మణచాంద, మే 24 (ప్రభాత సమాచారం)

మండలంలోని పార్పెల్లితండాలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. గేదె ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం మేతకు వెళ్లి ఉంది. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో రైతు బానావత్ రాంజీ చుట్టూపక్కల వెతి కాడు. శనివారం అటు వైపుగా వెళ్లిన గ్రామస్తులకు గేదె మృతి చెంది కనిపించడంతో రైతుకు సమాచారమిచ్చారు. మేత మేసేక్రమంలో విద్యుత్ షాక్‌తగలి మృతి చెందినట్లు గుర్తించారు. దీని విలువ రూ.55 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

**దిలావర్‌పూర్ మండలంలో...**

**దిలావర్‌పూర్:** మండల కేంద్రానికి చెందిన రైతు నంద ముత్యం ఎద్దు శనివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఎప్పటిలాగే తన పంటచేలకు ఎడ్లబండితో వెళ్లి అక్కడ వ్యవసాయ పనులు చేస్తున్నాడు. మేతకోసం ఎద్దులను పొలంలో ఉంచగా ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లింది. అక్కడ 11 కేవీ విద్యుత్ తీగలకు ఎద్దు తోక తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. ఎద్దు కిందపడిపోగానే అక్కడకు చేరుకున్న రైతు ఏం జరిగిందో తెలియక వేలాడుతున్న విద్యుత్ తీగను చూసి భయాందోళనకు గురయ్యాడు. విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలని అధికారులకు సమాచారమిచ్చారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.80 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

**కడెం మండలంలో...**

**కడెం:** మండలంలోని అల్లంపల్లి జీపీ పరిధి పాలరేగడి గ్రామ గిరిజన రైతు పెంద్రం మధుకు చెందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. దత్తోజిపేట సమీపంలో శుక్రవారం ఆవు మేతకు వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ తీగలకు తగిలి షాక్‌తో మృతిచెందింది. దీని విలువ రూ.40 వేలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.







# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం




**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో శని వారం జూనియర్, సబ్‌జూని యర్, యూత్‌లేవల్ బాలబాలికల ట్రైసన్‌కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యా యి. బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు చాంపియన్లుగా నిలిచి, జాతీయ స్థాయిలోనూ రాణించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తిరాజ్వర్ అన్నా రు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలకు 23 జిల్లాల నుంచి క్రీడా కారులు, క్రీడాకారిణులు హాజరయ్యారు. మూడు రోజులు పాటు నిర్వహించే పోటిల్లో భాగంగా శని వారం పలు క్రీడాకారులు తలపడ్డారు. ఇంక రెండు రోజులు కొనసాగుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, బీసీ కార్పొరేషన్ అధికారి పురుషోత్తం, బాక్సింగ్ నిర్వాహకులు రాజేశ్ పాల్గొన్నారు.



# పులి హత్య కేసులో 30 మంది రిమాండ్



## వివరాలు వెల్లడించిన ఫారెస్ట్ అధికారి

**పెంచికల్‌పేట్, మే 24 (ప్రభాత సమాచారం)**

పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూరు నల్లకుంట వద్ద విద్యుత్ తీగలను అమర్చి పులిని హతమార్చిన కేసులో 30 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి సుశాంత్ సుకుద్దేవ్ బోబాడే తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పెంచికల్‌పేట్ రెవెన్యూ పరిధిలోని ప్రాంతంలో ఈనెల 14న విద్యుత్ తీగలు అమర్చి పులిని హత మార్చి చర్మం, గోర్లు, మీసాలు, దంతాలు తీసుకెళ్లారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టాం. కేసులో ప్రమేయం ఉన్న 30 మందిని సిర్పూర్ సివిల్ కోర్టులో హాజరుపరుచగా కోర్టు 14 రోజుల జుడిషియల్ కస్టడీ విధించింది. వారిని అసిఫాబాద్ జిల్లా జైలుకు తరలిం చామన్నారు. ఇందులో అప్పాజీ శ్రీనివాస్, అప్పాజీ వెంకటేష్, ఎల్కర్ శేఖర్, రోహిణి శ్రవణ్, చప్పిడే అశోక్, చాపిడే పవన్ కుమార్, ఎల్కరి ప్రకాష్, బుర్రి వెంకటేష్, కాటేల సాగర్, నికాడి వెంకటేష్, లాత్కరి శ్రీని వాస్, భింకరి వెంకటేష్, బింకరి రంగయ్య, లేగల గోపాల్, రాచకొండ లచ్చయ్య, సంతోష్, శ్రీనివాస్, సుగుణాకర్, తిరుపతి, ఓంద్రె నారాయణ, లేగల వెంకటేష్, గోమాసి రాజన్న, మడె మధునయ్య, లేగల సత్యనారాయణ, ఎల్లూరి లచ్చన్న, మౌల్కర్ దివాకర్, బిన్కర్ తిరుపతి, తుమ్మిడె సత్తయ్య, పెద్దల నీలయ్య, గావుడె శంకర్ ఉన్నట్లు తెలిపారు.

# భారీగా నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ శ్రీనివాస రావు




**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ డివీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. కరీంనగర్ నుంచి కాగజ్నగర్ కు నకిలీ విత్తనాలు తరలిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు శనివారం ఉదయం పెద్దవాగు సమీపంలో తనిఖీలు చేపట్టారు. అటుగా అనుమానస్పదంగా వెళ్తున్న ఏపీ 39టీవ్ 9742 నెంబర్ గల ఐచెర్ వ్యాన్ ఆపి తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల నకిలీ బీటీ విత్తనాలు పట్టుబడ్డాయి. దీని విలువ సుమారు రూ. 60 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. కాగజ్‌నగర్‌లో నివాసం ఉంటున్న కొత్తపల్లి సదశివ్, కరీంనగర్ జిల్లా మర్రిగడ్డకు చెందిన వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తి సంతోష్ ద్వారా ఈ విత్తనాలు తీసుకువచ్చి గ్రామాల్లో విక్రయిస్తున్నారని చెప్పారు. కాగజ్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి సదశివ్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా ఆదోనికి చెందిన లారీ డ్రైవర్ పుప్పాల లక్ష్మణ్, మహారాష్ట్ర ఆహేరికి చెందిన సంతోష్ కిషోర్ ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మర్రిగడ్డకు చెందిన వేణుగోపాల్ రెడ్డి పరారీలో ఉండగా అతని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రామానుజం, టాస్క్ స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ వెంకటేష్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# తెగిపోయిన వంతెన.. కొట్టుకుపోయిన ఆటో

**ఆసిఫాబాద్, మే 24 (ప్రభాత సమాచారం)**

మండలంలో భారీ వర్షం దంచికొట్టింది. దీంతో గుండి పెద్దవాగుపై ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. ఈ క్రమంలో వంతెనపైనుంచి వెళ్తున్న ఆటో వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అదృష్టవశాత్తు ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. వంతెన కొట్టుకపోవడంతో గ్రామానికి రాక పోకలు నిలిచిపోయాయి. ప్రతి వానాకాలంలో ఇదే పరిస్థితి ఉంటున్నదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా గుండి వాగుపై వంతెన మాత్రం ఏండ్లుగా అసంపూర్తిగానే ఉంటుందన్నారు. ఈ వానాకాలంలోనైనా వంతెన పూర్తవుతుంది అనుకుంటే అది కలగానే మిగిలిపోయేల ఉందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన వంతెన నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఎల్లంపల్లికి స్వల్ప వరద

**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**

అల్పపీడన ప్రభావంతో మంచిర్యాల పరివాహక ప్రాంతాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎల్లంపల్లిలోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతోంది. జలాశయానికి 1272 క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. గడిచిన 24 గంటల్లో నీటిమట్టం 7. 9 మీటర్లు కాగా ప్రస్తుతం 8. 06కు చేరింది. మండు వేసవి కావడంతో జలాశయం నీటిమట్టం తగ్గుతూ వస్తుంది. వర్షాల కారణంగా నీరు చేరడం కొంత ఊరటనిచ్చే అంశం.

# గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపిక



**మంచిర్యాల, మే 24 (ప్రభాత సమాచారం)**

ఇటీవల విడుదల చేసిన టీజీపీఎస్సీ గ్రూప్–2 తుది ఫలితాలలో జిల్లాకు చెందిన పలువురు ఎంపికయ్యారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేటకు చెందిన బత్తుల సత్తయ్య, విజయ దంపతుల కూతురు బత్తుల సౌమ్య 940 ర్యాంకుతో గ్రూపు–2 ఉద్యోగానికి ఎంపికయ్యింది. సౌమ్య బీటెక్ పూర్తి చేసి మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగానికి ఎంపికవడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన గాజుల శ్రీనివాస్ సైతం ఎంపికయ్యారు. దీనితో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీనివాస్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్నాడు.